క్లుప్తంగా

భీమవరం సబ్ జైలు తనిఖీ



మాట్లాడుతున్న జడ్జి పవన్‌కుమార్

సాక్షి, భీమవరం: స్థానిక ప్రత్యేక కారాగారాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. జైలు ప్రాంగణాన్ని పరిశీలించి, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ ఖైదీలు న్యాయవాది నియమించుకునే ఆర్థిక స్తోమత లేకుంటే మండల న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కోపం, పగ, ద్వేషం విడనాడి క్రమశిక్షణ, పరివర్తన, బాధ్యతతో ఉండాలని సూచించారు. జడ్జి వెంట లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ డి.రవి కిరణ్, ఎన్ సుధీర్, కారాగారం పర్యవేక్షణాధికారి డి.వెంకట గిరి, ఏఎస్సై జి.కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లను సందర్శించిన డీఐజీ

ఉండి: స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం డీఐజీ అశోక్‌కుమార్ సందర్శించారు. భీమవరంలో జరిగిన క్రైం మీటింగ్ నుంచి ఏలూరు వెళుతూ మార్గమధ్యంలో ఉండి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి నేరాలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్సై కె.గంగాధరరావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం డీఐజీ జీవీజీ. అశోక్ కుమార్ సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. పని తీరుపై సంతృప్తి వ్యక్తంచేశారు. క్రైమ్ రేటును పరిశీలించారు. ఆయన వెంట ఎస్పీ రవి ప్రకాష్, డీఎస్పీ శ్రీనాథ్, ఆకివీడు రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై నాగబాబు తదితరులు ఉన్నారు.

వైభవంగా వినాయకుని ఊరేగింపు



అగస్త్యేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం

ఆకివీడు: వినాయక చవితి ఉత్సవాలు 13వ రోజు కొనసాగాయి. స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పందిరిలోని వినాయక స్వామికి శనివారం పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పుర వీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించి వెంకయ్య వయ్యేరు పంట కాల్వలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌వీ బిల్డర్స్‌కు అవార్డు



అవార్డు అందుకుంటున్న వేగేశ్న శ్రీనివాసరాజు

భీమవరం(ప్రకాశం చౌక్): విజయవాడలో జరిగిన టైమ్స్ బిజినెస్ అవార్డ్స్ 2023 కార్యక్రమంలో భీమవరానికి చెందిన ఎస్ఎల్‌వీ బిల్డర్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ వేగేశ్న శ్రీనివాసరాజు బిజినెస్ మాన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

వ్యక్తిపై కత్తితో దాడి

పోడూరు: కత్తితో వ్యక్తిని గాయపర్చిన ఘటన మట్టపర్రు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఏఎస్సై కె.నాగేశ్వరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మట్టపర్రు గ్రామానికి చెందిన కేతా ఆంజనేయులు కోడిమాంసం వ్యాపారం చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వినాయక చవితి వేడుకల్లో భాగంగా గ్రామంలో అన్నసమారాధన జరిగింది. ఆ సమయంలో అతని దుకాణం వద్ద కేతా శ్రీనివాస్ కేకలు వేయడంతో ఆంజనేయులు గొడవ ఎందుకు చేస్తున్నావని ప్రశ్నించడంతో పాతకక్షలు దృష్టిలో ఉంచుకుని శ్రీనివాస్ తన సోదరుడు నాగరాజుతో కలిసి ఆంజనేయులు పై కత్తితో దాడి చేశాడు. ఆంజనేయులు మెడపై కత్తితో గాయపర్చడంతో పాటు చాతీపై రాయితో దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుడు ఆంజనేయులు పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

నోటు పుస్తకాల అందజేత

పాలకొల్లు అర్బన్: పేదల విద్యాభివృద్ధికి శ్రీమన్యం జగ్గమ్మ సత్రం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విశిష్ట సేవలందిస్తున్నట్లు ఆ సత్రం చైర్మన్ నంబూరు శ్రీ గంగాపవన్‌కుమార్ అన్నారు. బీఆర్ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం నోటు పుస్తకాలు అందజేశారు. ట్రస్టీలు కడలి రామలక్ష్మి, పోకల వెంకటేశ్వరరావు, ఆకి శ్రీనివాసరావు, కెల్లా పెద్దిరాజు, ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



హైస్కూల్ క్యాంపులో వైద్యులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్



పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం



ఆకివీడు: అర్బన్ హెల్త్ సెంటర్‌లో మాట్లాడుతున్న పీవీఎల్ నర్సింహరాజు

భీమవరం(ప్రకాశం చౌక్): జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆర్యోగానికి భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పీఎస్ఎం బాలికల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన పాలనలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ఇటీవల ఫ్యామిలి ఫిజిషియన్, తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టి ప్రజల ఆరోగ్యానికి పూర్తి భరోసా ఇస్తున్నారని చెప్పారు. వలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే చేసి అనారోగ్య సమస్యలు తెలుసుకుని, స్థానికంగా నిర్వహించే వైద్య శిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులతో వైద్యం అందించడం, అవసరమైన పరీక్షలు చేయడం, ఉచితంగా మందులు అందించడం, మెరుగైన వైద్యం అవసరం అయితే ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు సిఫార్సు చేయడం చేస్తున్నారని వివరించారు. ఆరోగ్యాంధ్రాప్రదేశ్ లక్ష్యంగా సీఎం జగన్ శ్రమిస్తున్నారని చెప్పారు. డీఎంహెచ్ఓ డి.మహేశ్వరరావు, జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి భానునాయక్, ఆర్డీఓ దాసి రాజు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, తహసీల్దార్ రవికుమార్, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఎంపీపీ పేరిచర్ల నరసింహరాజు, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, నల్లం రాంబాబు, రేవూరి గోగురాజు, ముల్లి నరసింహమూర్తి, చెల్లబోయిన సూర్యప్రకాష్, మాదిరెడ్డి శ్రీనివాస్, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, మాదాసు రంగాబాబు, పెచ్చేటి ప్రసాద్, ఏసీపీ పత్తి గౌరు, ఎంతఈ త్రినాథ్ రావు, ఆరోగ్యశ్రీ వైద్యులు, పీహెచ్‌సీల వైద్యులు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

పేదల వైద్యానికి పెద్దపీట

భీమవరం అర్బన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం తాడేరు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్ ప్రజల ఆరోగ్యానికి రూ.వేలాది కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దుతున్నారని వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి ఇంటి వద్దకూ వైద్యులు, సిబ్బంది, ఆశ వర్కర్లు, వలంటీర్లు వచ్చి ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తున్నారని చెప్పారు. ఇప్పటికే 104 వాహనాల ద్వారా 14 రకాల వైద్యపరీక్షలు, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా వైద్యులు ఇంటింటికీ వెళ్లి చికిత్స,



ఉత్తరపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లిబాబు

డాక్టర్ వైఎస్సార్ అవ్వతాతల కంటి వెలుగు, ఆరోగ్య శ్రీ ద్వారా 3,800 వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారని వివరించారు. ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహరావు, ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, డాక్టర్ అరుణకుమారి, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, నామన మహేష్, సంబలదీవి వినాయక్, గూడపాటి పెద్దిరాజు, చామన సత్యనారాయణ, పెంటపాటి నానాజీ, శిరిగినీడి ప్రసాద్, మట్టా ఏసు, మల్లిపూడి సూర్యారావు, పార్ట పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, కొప్పర్తి సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు, ఆరేటి పెద్దబ్బు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

వీరవాసరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు అన్నారు. ఉత్తరపాలెం సచివాలయం వద్ద శనివారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉత్తరపాలెం సచివాలయ పరిధిలోని నేలపోగుల ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు కోడె వరలక్ష్మి, వేగేశ్న భానువర్మ, కోడి అప్పారావు, గొలగాని సత్యనారాయణ, వేగేసిన వర్మ రాజు, కోడె వీరన్న, పోలిశెట్టి సత్యనారాయణ, నాగరాజు శ్రీనివాసరాజు, వెంకన్నబాబు, పి.జ్యోతి, సుజాత రాణి, సత్యనారాయణ రాజు, క్రాంతి, కార్యూరి కుమార్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఉండి: చిలుకూరు గ్రామ సర్పంచ్ సోమరాజును సత్కరిస్తున్న అధికారులు, గ్రామ ప్రజలు

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం

ఉండి: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్ది దేశానికి ఆదర్శంగా ఉంచాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శనివారం ఉండి మండలం చిలుకూరు సచివాలయ పరిధిలో గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజు ఆధ్వర్యంలో చిలుకూరు, వెలివర్రు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును పీవీఎల్ ప్రారంభించారు. రోగులకు వారికి సంబంధించిన పత్రాలు, కేస్ షీట్‌లను, ఉచిత మందులను, ఆరోగ్య వివరాలతో కూడిన కార్డులను వారికి అందించారు. కార్యక్రమంలో వెలివర్రు సర్పంచ్ పెన్మత్స అంజనీదేవి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనక దుర్గ మహంకాళి, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, చేకూరి బోసురాజు, బ్యాంక్ చైర్మన్ పేరిచర్ల సూర్యనారాయణరాజు, ముదునూరి కొండరాజు, రుద్రరాజు పరమేశ్వరరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు సిద్దయ్య,సచివాలయ కన్వీనర్ పేరిచర్ల సూర్యనారాయణరాజు, ఎంపీటీసీ సభ్యులు కరణం త్రిమూర్తులు, ఈది ఎడ్వర్డ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ముదునూరి వెంకటసోమరాజును సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ బెన్నీసామ్యూల్, డాక్టర్ సాయిచంద్ర, గ్రామ పంచాయితీ కార్యదర్శి సాత్వీకం పాల్గొన్నారు.



కాళ్ల: వైద్య శిబిరంలో పీవీఎల్ కు బీపీ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడులో..

ఆకివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరాలు తిరుణాళ్లను తలపించాయి. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకూ ఆయా శిబిరాల వద్దకు ప్రజలు తరలి వెళ్లారు. ఈ శిబిరాలను సందర్శించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని ఆకివీడు పట్టణంలో 1200 మంది, రూరల్‌లో 427 మంది, ఉండి మండలం చిలుకూరులో 1120 మంది, పాలకోడేరు మండలంలో 285 మంది, కాళ్ల గ్రామంలో 420 మందికి ఉచితంగా కంటి, వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారని పీవీఎల్ వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, నగర పంచాయతీ చైర్మన్ జామి హైమావతి, వైస్‌చైర్మన్లు పుంప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్ బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గుండా సుందరరామనాయుడు, శిరపు శ్రీనివాస్, అంబటి రమేష్ పాల్గొన్నారు.

కాళ్లలో..

కాళ్ల: రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్య సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును కాళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, కాళ్ల సొసైటీ అధ్యక్షులు సుంకర భోగేశ్వర రావు, సర్పంచ్ బందా విజయ, ఉండి ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆకివీడు ఏఎంసీ వైస్ చైర్మన్, డైరెక్టర్ గంట ఆనందరావు, నిమ్మల వెంకటరత్నం, పెనుమత్స ప్రసాద రాజు, మాదాసు అబ్బులు, గోళ్ల నాగేశ్వరరావు, వడ్డీకాసులు, బండి మహంకాళి పాల్గొన్నారు.



పాలకోడేరు: గొరగనమూడి శిబిరంలో ఎంపీపీ చంటి రాజుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి కుటుంబం ఆరోగ్యమే ఆశయం

పాలకోడేరు: ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని సీఎం వైయస్ జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టిందని జిల్లా వైద్యాధికారి డి.మహేశ్వరరావు అన్నారు. గొరగనమూడిలో సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు (శివాజీ రాజు), వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వన్నె అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బంధన పూర్ణచంద్రరావు, ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు(చంటి రాజు), ఎంపీడీఓ నూకల మురళి గంగాధర్ రావు, తహసీల్దార్ షేక్ హుస్సేన్, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు భూపతి రాజు వంశీకృష్ణంరాజు. కార్యదర్శి బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు, గూడూరు, రామాంజనేయులు, జానకిరామరాజు, మహంకాళి, గ్రామ కార్యదర్శి పోలయ్య పాల్గొన్నారు.

కుటుంబంలో మహిళల పాత్ర కీలకం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



మహిళా సమాఖ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి ఇంటికీ మహిళలే మహారాణులని, కుటుంబ వ్యవస్థలో వారి పాత్ర కీలకమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో శనివారం ఏర్పాటుచేసిన మహిళా సమైక్య జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి మహిళకూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని చెప్పారు. 2019 ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణమాఫీని ఇప్పటివరకు మూడు విడతలుగా అమలు చేశారని, నాలుగో విడత కూడా అమలు చేస్తారని వివరించారు. ఎన్నికల హామీలను నూరు శాతం అమలు చేసిన సీఎం జగన్‌ని మహిళలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతిపక్షనేత చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత అనేక హామీలను ఇస్తారని, ముఖ్యంగా డ్వాక్రా మహిళలు మరోసారి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ ఇమ్మానుయేలు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, మాజీ కౌన్సిలర్లు నందమూరి ఆంజనేయులు, నల్లం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు జగనన్న అండ



బీసీల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: బీసీలను గుండెల్లో పెట్టుకున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బీసీలంతా కలిసికట్టుగా ఉండి మరొక్కమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహజు పిలుపునిచ్చారు. మండలంలోని బొండాడ గ్రామంలో నియోజకవర్గ స్థాయి బీసీ సంఘం ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పీవీఎల్‌తో పాటు రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్.మారిష్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వేముల బేబిరాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ మోర్ల మహీధర్, జిల్లా అధ్యక్షుడు ఎస్. వెంకటాచార్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీలకు పెద్ద పీట వేశారని, రాబోయే రోజుల్లో ఉండిలో పీవీఎల్‌ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ, మండలస్థాయి లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారికి ముఖ్య అతిథుల చేతులమీదుగా నియామక పత్రాలు అందించారు. నియోజకవర్గ అధ్యక్షుడుగా మన్నే నాగరాజు, కాళ్ల మండలాధ్యక్షుడుగా పాట్నూరి రామారావు, ఉండి మండలానికి అంగర రాంబాబు, ఆకివీడు మండలానికి నున్న గణపతి, పాలకోడేరు మండలానికి అధ్యక్షుడిగా బొక్కా రాంబాబులకు నియామకపత్రాలు అందించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులను, పీవీఎల్ నరసింహారాజును, పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని జిల్లా అధ్యక్షుడు వెంకటాచార్యులు మన్నే నాగరాజు ఆధ్వర్యంలో దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స విశ్వనాధరాజు, జిల్లా సర్పంచ్ ల చాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్, వీర మల్లు బోసు, కటిక శ్రీదేవి, కోడె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



భక్తులకు వడ్డిస్తున్న పీవీఎల్, శ్రీనివాసరాజు

కాళ్ల: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. స్థానిక విజయ గణపతి స్వామివారి ఆలయంలో గణపతి నవరాత్రుల పురస్కరించుకుని శనివారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పీవీఎల్ నరసింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ రాజులు ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం నిర్వాహకులు వారిని సత్కరించారు. అనంతరం అన్న సమారాధనలో వారు పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, పెనుమత్స దుర్గా ప్రసాద్ రాజు, కాళ్లసొసైటీ అధ్యక్షులు సుంకర భోగేశ్వర రావు, మాదాసు అబ్బులు,గోళ్ల నాగేశ్వరరావు,బండి మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న చినకాపవరం ఆటో యజమానులు

ఆకివీడు: మేము ఆటో వాళ్లం, జగనన్న పార్టీ వాళ్లం అంటూ ఆటో యజమానులు, వర్కర్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలోని చినకాపవరం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్లు శనివారం ఆటోలను ప్రదర్శనగా గ్రామ ప్రధాన సెంటర్‌లో తీసుకు వచ్చారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), గ్రామ సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మీ అన్నవరంల సమక్షంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్లు, యజమానులు మాట్లాడుతూ అధికారం చేపట్టిన దగ్గర నుండి సీఎం జగన్ తమకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారని చెప్పారు. అనంతరం పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ పేదవాళ్లను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న ఆశయంతోనే సీఎం జగన్ నిరంతరం పనిచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ యండగండి శ్రీను, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, నాతిరెడ్డి అన్నవరం,శివన్నారాయణ, మద్దాల వెంకటనారాయణ, నందమూరి సత్యవతి, కత్తుల శ్రీను,పొలిశెట్టి కనక దుర్గ, బల్లారపు రమేష్, జవ్వాది సుబ్బయ్య, వానపల్లి సాయిబాబు, ఆటో యజమానులు సంకు శ్రీను, యర్రంశెట్టి బాలాజీ, కట్రెడ్డి శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడికి అభినందనలు



గుండా సుందరరామనాయుడును అభినందిస్తున్న చైర్‌పర్సన్‌జామి హైమావతి

ఆకివీడు: వైఎస్సార్ సీపీ ఏర్పడిన దగ్గర నుండి పార్టీకి ఎనలేని సేవలందిస్తున్న గుండా సుందరరామనాయుడుకి పట్టణ పార్టీ పగ్గాలు ఇవ్వడం శుభపరిణామమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానికంగా శనివారం ఆయన్ని నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు పట్టుదలతో పనిచేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి అన్నారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్‌లు పుప్పాల పండు మాట్లాడుతూ బూత్ కన్వీనర్ నుండి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేసిన సుందర రామనాయుడు పార్టీకి మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. వైస్‌చైర్మన్ వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, జేఏసీ శిరపు శ్రీనివాస్, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, వల్లూరుపల్లి రవి, గేదల అప్పారవు, ఎండీ.జక్కీ, జిల్లా పెద్దిరాజు, కుర్రెళ్ల పోలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా కడలి

వీరవాసరం: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా కడలి ధర్మారావు నియమితులయ్యారు. దీంతో పార్టీ శ్రేణులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. పార్టీ బీసీ సెల్ మండల కన్వీనర్‌గా, భీమవరం ఏఎంసీ డైరెక్టర్‌గా ఉన్న ధర్మారావు మాట్లాడుతూ పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌లను తిరిగి వచ్చే ఎన్నికల్లో గెలిపించుకునేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

పాలకొల్లు సెంట్రల్: జిల్లాలో తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి అండర్ 19 విభాగం చెస్ పోటీల్లో ఛాంబర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాలురు విభాగంలో వీఎస్ షణ్ముఖశర్మ, యు మనోజ్, బాలికల విభాగంలో సంగినీడి దీప్తి సురేఖలు ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి.ఓల్గా తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహారావు, సెక్రటరీ కె. రామరాజు తదితరులు విజేతలను అభినందించారు.

భూమి సేద్యపు హక్కునకు టెండరు -కమ్-బహిరంగ వేలంపాట ప్రకటన

క్ర.సం.	భూమి ఉన్న గ్రామము పేరు	రి.సర్వే.నెం.	విస్తీర్ణం ఎ.సెం.	చెల్లించవలయిన ధరావత్తు మొత్తం రూ.
1	వీరవాసరం	1461/2	2.00	5,000/-
2	వీరవాసరం	1461/2	0.80	2,000/-
3	వీరవాసరం	231/2	0.71	2,000/-
4	వీరవాసరం	226/3	0.32	1,000/-

గ్రామం : వీరవాసరం
తేది : 30.09.2023
కార్యనిర్వహణాధికారి